క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని ఎస్సీ కులాల నిరుద్యోగ యువతకు స్పెషల్ ఫౌండేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్‌–2, 3, 4 నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణకు అర్హులైన వారికి నేటి నుంచి డబ్ల్యూ, డబ్ల్యూ, డబ్ల్యూ.టీఎస్‌స్టడీసర్కిల్. కమ్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఇన్‌చార్జ్ అధికారి ఆర్.సన్యాసయ్య సోమవారం తెలిపారు. ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించబడుతాయన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

కురవి: మండల కేంద్రంలోని డబుల్‌బెడ్‌రూం కాలనీకి విద్యుత్ సౌక్యం కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు బానోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల కాలనీ ప్రారంభమైనప్పటి నుంచి విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో ఉందన్నారు. సోమవారం ఉదయం పాము సంచరించడంతో కాలనీవాసులు పామును చంపేశారు. గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

కంఠమహేశ్వరస్వామి వేడుకలు

తొర్రూరు : గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వరస్వామి వేడుకలు ఈ నెల 26 వరకు పట్టణంలో నిర్వహించనున్నట్లు పెద్ద గౌడ్ చీకటి రమేష్‌గౌడ్ తెలిపారు. 23న పటం కథ, 24న జలాభిషేకం, సురమాంబ భాగవతం, 25న కంఠ మహేశ్వరస్వామికి బోనాలు, కల్యాణం, 26న బలి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

బియ్యం లారీ బోల్తా

దోర్నకల్: మండలంలోని గొల్లచర్ల స్టేజి సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా సోమవారం బియ్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తాపడింది. మహబూబాబాద్ నుంచి బియ్యం లోడుతో దోర్నకల్‌కు వస్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో బియ్యం బస్తాలు రోడ్డు ప్రక్కన పడిపోగా డ్రైవర్ యాదగిరికి స్వల్ప గాయాలు అయ్యాయి.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలని భాషా పండితుల జేఏసీ నాయకులు బి.రమేష్, నర్సయ్య డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట తమ సమస్యలకు సంబంధించిన ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా పండితులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కలిపించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అబ్దుల్ నజీం, రాము, శ్రీనివాస్, వీరేందర్ , సూర్య ప్రకాష్, తిరుమల , పద్మ, పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యానికి 'అమృత్ భారత్ 'రైల్వే స్కీం

మహబూబాబాద్ అర్బన్: దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ప్రజల సౌకర్యం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. మానుకోట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ రైల్వేలో చేర్చడం అభినందనీయమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోట్ హుస్సేన్ నాయక్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చాలి

నర్సింహులపేట : మండలంలోని కొమ్ములవంచ పాఠశాలలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎస్సీ కాలనీకి మార్చాలని కాలనీవాసులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గర్భిణీలు, బాలింతలు సోమవారం ఆందోళన చేశారు. అనంతరం ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ఉండాల్సిన అంగన్‌వాడీని పాఠశాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. చిన్నారులను తీసుకుని స్కూల్‌కు వెళ్లడం ఇబ్బందికరంగా ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, గోపయ్య పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు

గార్ల: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఇల్లందులో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సభకు మండలం నుంచి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీతో పాటు బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు భారీగా తరలివెళ్లారు. ఇల్లందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య నేతృతత్వంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఎంపీపీ శివాజీచౌహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి, సేరిపురం ఎంపీటీసీ నాగరాజు, ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావు, మీరాపఖాన్, వెంకటేశ్వర్లు, 400 మంది తరలివెళ్లారు.

కొత్త బ్రిడ్జి నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని మల్యాలకు వెళ్లే దారిలో ఎస్సారెస్పీ ప్రధాన కాలువపై కొత్త బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి బానోత్ లింగ్యానాయక్ డిమాండ్ చేశారు. బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లింగ్యానాయక్ మాట్లాడుతూ ప్ర స్తుత బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో పాటు ప్రమాదకరంగా ఉందన్నారు. మహేందర్, లింగా, మనోహర్, పెద్ద లింగ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై అవగాహన ఉండాలి

- ఎమ్మెల్యే రెడ్యానాయక్
- మండల సర్వసభ్య సమావేశం



మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు : ప్రజాసమస్యలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కేవైసీ చేయించడంలో అలసత్వం వహించడం వలన ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్గంపల్లిలో రేషన్ బియ్యం అందడం లేదని సర్పంచ్ బీసు పూలమ్మ సభ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే ఉగ్గంపల్లికి రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఉగ్గంపల్లి నుంచి దూప్లతండా వరకు రూ.55 లక్షలు, చిన్నగూడూరు నుంచి పగిడిపల్లి వరకు రూ.కోటి 23 లక్షలతో రోడ్ల నిర్మాణం మంజూరైనట్లు అధికారులు తెలిపారు. సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓకు సూచించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, పాల్గొన్నారు.

ఆలయం నిర్మించడం అభినందనీయం

- ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

గార్ల: కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. సోమవారం మండలంలోని మర్రిగూడెం పంచాయతీ తిర్లాపురంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర ఎకరం భూమిని ఆలయం కోసం దానంగా ఇచ్చిన దాత పాట్ల రోశయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆలయం పూర్తయ్యేంత వరకు ఎటువంటి సహాయం కావాలన్నా వెనుకాడనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాండ్లాచారి, జిల్లా అధ్యక్షులు, ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద దాడులను అరికట్టాలి



మానవహారం నిర్వహిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్ : దేశంలో అభ్యుదయవాదులు, అంబేద్కర్‌వాదులు, ఉపాధ్యాయులు, హేతువాదులు, నాస్తికులపై జరుగుతున్న మతోన్మాద దాడులను అరికట్టాలని స్వేచ్ఛ జేఏసీ జిల్లా ఇన్‌చార్జ్ రషీద్ ద్రవిడ అన్నారు. స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వివిధ కుల, ప్రజా, పార్టీ నాయకులతో కలిసి మానవహారాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరులకు ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మెట రాజ మౌళి, గునిగంటిరాజన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, ఎంఎస్‌పీ జాతీయ కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపీరయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమ్మూర్తి, బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ దార్ల శివరాజ్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బీమానాయక్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

కేసముద్రం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నూతన ఎంపీడీవోగా రవీందర్‌రావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. కురవి మండలంలో ప్రత్యేక అధికారిగా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయ ఉద్యోగులు ఆయనకు పూలబోకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేసముద్రంవిలేజ్ సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీఓ సందర్శించారు. పలు విషయాలను వైద్యులను అడిగి తెలుసుకుని, ఏర్పాట్లను పరిశీలించారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఇన్‌చార్జ్ ఆర్.సన్యాసయ్యకు సీఐటీయూ నాయకులు, హాస్టల్ వర్కర్‌లు సోమవారం వినతి పత్రం అందజేశారు.వినతిపత్రంలో ఇచ్చిన వారిలో నాయకులు తప్పెట్ల వీరన్న, గుట్టయ్య, వసంత, శ్రీలత, ఉప, స్వరూప, సుగుణ, ఉపేందర్ ఉన్నారు.

ఎస్సారెస్పీ కాల్వ పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని ఎస్సారెస్పీ డీబీఎల్ 60, 9 డీబీఎల్ ఉపకాల్వను సోమవారం ఈఈ సమ్మిరెడ్డి, డీఈ వినమ్ పరిశీలించారు. గత 15 రోజుల క్రితమేకాల్వ తెగిట్లు సమాచారం ఇచ్చామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకో లేదన్నారు. వారి వెంట మౌనిక, దేవేందర్, ఉన్నారు

మానవత్వం చాటిన వెంకట్‌రెడ్డి



రామయ్యను సన్మానించిన వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు

మహబూబాబాద్: ఎవరైనా జీతగాళ్లను జీతగాళ్లగానే చూసే వారే ఎక్కువ. వారికి తమ కుటుంబ సభ్యులుగా భావించి గౌరవించే వారు తక్కువ. కాని జిల్లా కేంద్రానికి చెందిన పర్కాల వెంకట్‌రెడ్డి తన తల్లిదండ్రులు నారాయణరెడ్డి–జయమ్మ ఇంట్లో రామయ్య సుమారు 40 ఏళ్లపాటు పనిచేసి ఇంటివద్దనే ఉంటున్నాడు. రామయ్య గుర్తుపెట్టుకుని సోమవారం తన తల్లి సంవత్సరీకం సందర్భంగా రామయ్యను సన్మానించి, రూ.1,50,000 నగదుతో పాటు తన మెడలో ఉన్న బంగారు గొలుసుతో పాటు తన చేతి ఉంగరం కూడా తీసి తన చేతికి తొడిగారు. అనంతరం తన సోదరులైన శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,ఉపేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డితో కలిసి రామయ్య లాంటి నమ్మకంతో పని చేసే వారు ఆనాడు తమతో ఉండటంతో తమ అదృష్టమన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు, రామయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వెంకట్‌రెడ్డిని మాల మ హానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, కృష్ణయ్య, దారాకుమార్, అభినందించారు.

వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

కురవి: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల భూములను నిరుపేద వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ఇమ్మానియేల్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యం, బి.సూర్యం, భాస్కర్‌రెడ్డి, యాకయ్య పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దాతలు

నెల్లికుదురు: ప్రతి గ్రామంలో దాతలు ముందుకు వచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఎంఈఓ గుగులోతు రాము, సర్పంచ్ పరుపాటి రుక్మిణి కోరారు. మండలంలోని పార్వతమ్మగూడెం ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంలో హెచ్‌ఎం నరేంద్రకుమార్ అధ్యక్షతన పిల్లలకు టై బెల్టులు, స్కూలు బ్యాగులు అందించి పిల్లల ఫోటోలతో ఉన్న క్యాలెండర్లను, డిజిటల్ క్లాసులకోసం టీవిని సోమవారం ఆవిష్కరించారు. విద్యార్థుల తల్లి దండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ పర్వతం రాజేష్, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, సుధాకర్, పాల్గొన్నారు.

అనాథలను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న గుగ్గిళ్ల పీరయ్య

మహబూబాబాద్ : అనాథలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య డిమాండ్ చేశారు. ఎంఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆఫీసర్ క్లబ్ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీరయ్య, రాంమూర్తి, బీమా, బాబు, ప్రమీల, రజియా, రేణుక, సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనాథపిల్లల విషయంలో పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 30 మహాధర్నా కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాషా, లోకేష్, విజయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

భారత స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా సోమవారం నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కురవి: సూదనపల్లిలో..



కేసముద్రం: తాళ్లపూసపల్లి పాఠశాలలో..



నెహ్రూసెంటర్‌లో..



మహబూబాబాద్ అర్బన్‌లో..



గూడూరులో..



దోర్నకల్‌లో..



దంతాలపల్లిలో..



మహబూబాబాద్ రూరల్ : నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు సర్కారు కృషి



తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ

పెద్దవంగర : పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండలంలోని బొమ్మకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.7 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు సోమవారం సర్పంచ్ కేతిరెడ్డి దీపికతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితోనే ప్రభుత్వ విద్యా రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు జాటోతు నెహ్రూనాయక్, బీఆర్‌ఎస్ జిల్లా నేత కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, ఎంపీటీసీ రవీందర్‌నాయక్, ఎస్‌ఎంసీ చైర్మన్ కుర్ర సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ వెంకట్రామయ్య, హెచ్‌ఎం రెహమాన్, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేసముద్రం మూడో ఎస్సైగా మహమూద్

కేసముద్రం: కేసముద్రం పోలీస్‌స్టేషన్‌కు మూడో ఎస్సైగా ఎస్‌కే మహమూద్ సోమవారం విధుల్లో చేరా రు. హన్మకొండ పీఎస్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న మహమూద్, పదోన్నతిపై ఇక్కడికి వచ్చినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. స్టేషన్‌కు ముగ్గురు ఎస్సైలు ఉండటం ఆసక్తికరంగా మారింది.

నిత్యావసర సరుకుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు తాటిపాముల దుర్గాప్రసాద్ అమ్మవారికి అభిషేకం అమ్మవారికి వస్త్రాలంకరణ, అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పల్లపోతుల సీతమ్మ, మంచాల సరోజనమ్మ, బసవయ్యలకు 21 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

గార్ల : ఆర్యవైశ్యుల కులదేవత అయిన వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక వర్తక సంఘం భవనంలో ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

యాత్రను విజయవంతం చేయాలి



బయ్యారం : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి త్వరలో చేపట్టనున్న పాదయాత్రను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు భూక్య దళసింగ్‌నాయక్ పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని కొత్తపేటలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

దంతాలపల్లి : విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దముప్పారం జడ్పీహెచ్‌ఎస్‌లో మాదగాని సోమయ్య జ్ఞాపకార్థంగా విద్యార్థులకు నిర్వహించే క్రీడలను సోమవార ఆయన ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు నివారించాలి



బయ్యారం: మండలంలోని కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ కోతలు నివారించాలని కోరుతూ సోమవారం సబ్‌స్టేషన్ ఎదుట న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మురళీకృష్ణ, పొమ్మయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెపుతున్నప్పటికి 5 నుంచి 6 గంటలే ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం విద్యుత్ ఏఈకి సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేశారు.

పాఠశాలకు రహదారి ఏర్పాటు చేయాలి

నర్సింహులపేట : బాసు తండా పాఠశాలకు రహదారిని ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు అన్నారు. సోమవారం ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల తెరిచి చాలా రోజులవు తున్నప్పటికీ రహదారి ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. విద్యార్థులు స్కూల్‌కు వెళ్లే సమయంలో పొలం గట్లపై నడిచి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పోలెపాక అఖిల్, కందుకూరి యశ్వంత్, ఉదయ్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం: స్థానిక హరిహర గార్డెన్‌లో కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిర్రయాకాంతంగౌడ్, పాల్గొన్నారు.

ధర్నా శిబిరాన్ని సందర్శించిన నాయకులు

గూడూరు : గ్రానైట్ క్వారీలో పనిచేస్తున్న కింది స్థాయి కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సీపీఐ నాయకులు చొప్పరి శేఖర్, భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని తీగలవేణి శివారు మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీ వద్ద గత వారం రోజులుగా కింది స్థాయి కార్మికులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని సోమవారం వారు సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కళాశాలల్లో బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లాకంటి సూర్యం అన్నారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలల్లో సోమవారం బోధనేతర సిబ్బంది సమస్యలపై కరపత్రాలను ఐఎఫ్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు.

'కంటివెలుగు' పేదలకు వరం



మరిపెడ : కంటివెలుగుపై ప్రచారం చేస్తున్న సీడీపీఓ శిరీష

తొర్రూరు : కంటివెలుగు కార్యక్రమం పేదలకు వరం అని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని 1వ వార్డు ఆరోగ్య ఉప కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మురళీధర్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ 1265 మంది జనాభాలో 1100 మందికి కంటి పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమం మొదలైన ఐదు రోజుల్లోనే పెద్ద సంఖ్యలో పరీక్షలు జరగడం రాష్ట్రంలోనే ప్రథమమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్ కుమార్, డాక్టర్ జ్వలిత, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి, సీహెచ్‌ఓ విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తోందని గుడిబండ తండా సర్పంచ్ లకావత్ శోభన అన్నారు. తండాలో ఐదు రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు సోమవారంతో ముగిసింది. శిబిరంలో సేవలందించిన ఆరోగ్య సిబ్బందిని సర్పంచ్ సత్కరించారు. కార్యక్రమంలో తండా ప్రముఖుడు లకావత్ యాకూబ్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, క్యాంపు ఆఫీసర్ హరికృష్ణ, డాక్టర్ నీల, డీఈఓ ఆనంద్, ఏఎన్‌ఎం అనూష, సరిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మరిపెడ: కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ శిరీష కోరారు. మున్సిపల్ కేంద్రంలోని 5వ వార్డులో సోమవారం ఆమె ఇంటింటికి వెళ్లి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, మెప్మా సభ్యులు గంధసిరి ఉమ, రజిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హిమబిందు, లలిత పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండలం రేపోణిలో ఎంపీడీఓ విజయలక్ష్మి సోమవారం కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం పెద్దముప్పారం, నిదానపురం, రామంజపురం, కుమ్మరికుంట్ల గ్రామాలలో నర్సరీలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలను చేశారు. మండల పంచాయతీ అధికారి అప్సర్‌పాషా, సర్పంచ్‌లు కార్యదర్శులు ఉన్నారు.

నెల్లికుదురు: కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 ఏళ్లు దాటిన ప్రతి కంటిపరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మురళిధర్ కోరారు. రాజులకొత్తపల్లి, పెద్ద తండా, నెల్లికుదురులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు వంశీకృష్ణ, విజయ్‌కుమార్, వనాకర్‌రెడ్డి, కృష్ణ, హెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కురవి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దతండా సర్పంచ్ గుగులోత్ వనజాశ్రీరాం అన్నారు. బలపాల పీహెచ్‌సీ పరిధిలో సోమవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్దతండాలో సర్పంచ్ వనజా, వైద్యురాలు స్రవంతి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుగులోత్ జ్యోతి, కంటి వెలుగు అధికారి డాక్టర్ అశోక్‌కుమార్, ఎంపీడీఓ సరస్వతీ, మాజీ సర్పంచ్ గుగులోత్ కిషన్‌నాయక్, పాల్గొన్నారు.